'విశ్వకర్మ యోజన'పై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, మార్చి 1: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై గ్రామాల్లో విస్తృత అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేతి వృత్తులవారిని ప్రోత్సాహించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని తెలిపారు. 18 రకాల చేతివృత్తుల వారికి ఐదుశాతం వడ్డీకే రూ. లక్ష రుణం అందిస్తున్నామని చెప్పారు. దీన్ని 30 నెలల్లోపు చెల్లించాలని సూచించారు. నైపుణ్యశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నర్సింహారెడ్డి, ఎల్‌డీఎం చంద్రశేఖర్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, డీపీవో శ్రీనివాస్, కమిటీ సభ్యులు రాజు, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

భూదాత కూతురుకు రెండు కొలువులు

డీ అనిత

కుభీర్, మార్చి 1 : మండలకేంద్రానికి చెందిన దొంతుల లింగన్న-లక్ష్మీ దంపతుల కూతురు దొంతుల అనిత గురువారం ప్రకటించిన గురుకుల ఫలితాల్లో పీజీటీ ఇంగ్లిష్, జూనియర్ లెక్చరర్ ఇంగ్లిష్ ఉద్యోగాలకు ఎంపికైంది. కుభీర్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రధాన రహదారిలో రూ.2కోట్ల విలువైన ఎకరం భూమిని విరాళంగా అందించిన లింగన్న కూతురు ఒకే సారి రెండు ఉద్యోగాలకు ఎంపికవడం దాని ప్రతిఫలమేనని పలువురు పేర్కొన్నారు. అనిత పదో తరగతి బాసర శాంకరీ హైస్కూల్, ఇంటర్ గాయత్రి జూనియర్ కళాశాల, డిగ్రీ నిజాం కళాశాల హైదరాబాద్, పీజీ తెలంగాణ విశ్వవిద్యాలయం డిచ్‌పల్లిలో పూర్తి చేశారు. అనితను ప్రభుత్వ జీజేసీ అధ్యాపకులు అభినందించారు.

ఆర్థిక విద్యపై అవగాహన

సోన్, మార్చి 1: నిర్మల్ మండలం చిట్యాల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు మౌనిక, శైలజ విద్యార్థులకు లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. కష్టపడి చదివి అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేస్తే వారికి రక్షణగా ఉంటామని భరోసా ఇచ్చారు. హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు వెంకటేశ్, నర్సయ్య, పోతన్న, వాహిద్, రాజేశ్వరి, దీవెన పాల్గొన్నారు.

మెగా డీఎస్సీపై హర్షం

నిర్మల్ టౌన్, మార్చి 1: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షణీయమని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానవత్ గోవింద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని, దీన్ని నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్ఐకి సన్మానం

దస్తురాబాద్, మార్చి 1 : ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యాసిర్ ఆర్ఫాత్‌ను శుక్రవారం నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సీదర్ల భూమేశ్, నాగవత్ సురేశ్ నాయక్, నాయకులు నిమ్మతోట శివయ్య, బాదం లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, MANUBOTHULA RAJAIAH, S/o. Manubothula Yerraiah, R/o.1-33, Jaipur, Mancherial, TS. Changed My Name as MANUBOTHULA RAJ KIRAN, S/o. Manubothula Yerraiah all Records purpose. NT-319753

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రధాని పర్యటనను జయప్రదం చేయండి

- **ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

భైంసా, మార్చి 1 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4న ఆదిలాబాద్‌లో నిర్వహించే ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్, అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టి చరిత్రలో నిలిచిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు పాటుపడాలని కోరారు. అనంతరం భైంసా మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఎన్నికైన దేగాంనకు చెందిన సిరం సుష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఆమెతో పాటు మహిళలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో భైంసా ఎంపీపీ అబ్దుల్ రజాక్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బీజేపీ ముధోల్ నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, భైంసా మండల పట్టణ అధ్యక్షుడు భూమేశ్, ఏనుపోతుల మల్లేశ్, నాయకులు సోలాంకి భీంరావు, కౌన్సిలర్లు గౌతం పింగ్లే, రావుల సువర్ణ-పోశెట్టి, గాలి రవి, బాలాజీ సూత్రావే, తూమోల్ల దత్తాత్రి పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

నిర్మల్ అర్బన్, మార్చి 1 : ఈ నెల 3న నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు, బస్‌స్టాండ్ తదితర ప్రదేశాల్లో పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, అంగన్‌వాడీ, ఐకేపీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

4న రాష్ట్ర కమిటీ సమావేశం

నిర్మల్ టౌన్, మార్చి 1: మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం ఈ నెల 4న కొమురవెల్లి మల్లన్న గుడి ఆవరణలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ తెలిపారు. అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని కోరారు. గీత కార్మికుల సమస్యలపై ఈ నెల 5న మంత్రి పొన్నంను కలవనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కుంటాల, మార్చి 1 : అందకూర్‌లో జితేందర్‌రావుకు చెందిన గేదె శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. దీని విలువ రూ. లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.

మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

ఖానాపూర్ టౌన్, మార్చి 1: పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు శుక్రవారం ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యంను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ నాయకులు షబ్బీర్‌పాషా, ఇర్ఫాన్, నజీర్, సలీం పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నిర్మల్ అర్బన్, మార్చి 1 : రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో వివిధ విభాగాల్లో 20 ఏళ్లుగా పని చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్ ప్రభుత్వాన్ని కోరారు. నిర్మల్ పట్టణంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు గజేందర్, భోజన్న, రాము, నరేశ్, లింగన్న, ప్రసాద్, సాగర్, సవిత, నవత, సింధు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

దిలావర్‌పూర్ మార్చి 1: దిలావరపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల చీఫ్‌సూపరింటెండెంట్ శంకర్ తెలిపారు. మొత్తం 222 మంది విద్యార్థులకు గాను 13మంది గైర్హాజరు కాగా 209 మంది పరీక్ష రాసినట్లు వెల్లడించారు.

వీవోఏల నూతన కార్యవర్గం ఎన్నిక

లోకేశ్వరం, మార్చి 1 : డీఆర్‌డీఏటీఎస్‌ఈఆర్‌పీలో వీవోఏల మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శనిగారపు సంగీత, ఉపాధ్యక్షుడిగా పీసర శిరీష, కార్యదర్శిగా చిన్నోల్ల గంగాధర్, కోశాధికారిగా గైని శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. వీవోఏలు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, మార్చి 1 : విద్యార్థులు సర్టిఫికెట్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భీమారావు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం ఆధ్వర్యంలో అధ్యాపకురాలు అఫ్రీన్ సుల్తానా నిర్వహిస్తున్న ఈ గవర్నెన్స్ గుడ్ గవర్నన్స్ సర్టిఫికెట్ కోర్సును గంగాధర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ పీజీ రెడ్డి, రవి కుమార్, రజిత, శ్రీహరి, శంకర్, మురళీధరన్, ఏవీ రెడ్డి, శ్రీనివాస్, మున్నావర్, సనా, సాదియా, సాహిస్తా, నుశ్రత్ తదితరులున్నారు.

పాఠశాలల తనిఖీ

లక్ష్మణచాంద, మార్చి 1: మండలంలోని ధర్మారం , పీచర పాఠశాలలను శుక్రవారం ఎంఈవో మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పీచర ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించి, సలహాలు, సూచనలు చేశారు. ఇక్కడ సీఆర్‌సీ సుధాకర్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ఖానాపూర్, మార్చి 1: రానున్న శివరాత్రి, రంజాన్ పండుగలకు పట్టణంలోని ఆలయాలు, మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కౌన్సిలర్లు, నాయకులు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యంకు వినతి పత్రం అందజేశారు. గోదావరి వద్ద పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విన్నవించారు. రంజాన్ మాసం ప్రారంభం నేపథ్యంలో మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సంతోష్, కమిషనర్ మనోహర్, కౌన్సిలర్ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు కిశోర్, నాయకులు శంకర్, సంతోష్, సురేశ్ ఉన్నారు.

న్యాయం చేయాలని వినతి

నిర్మల్ టౌన్, మార్చి 1: పెంబి మండలం జంగుగూడ, పొలంగూడలో ఇండ్లు నిర్మించుకుంటున్న గిరిజనులను అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ శుక్రవారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. గిరిజనులు ఇండ్లు నిర్మించుకునేందుకు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని కోరారు. నూతన్‌కుమార్, శంభు, రాజు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి

దస్తురాబాద్ : మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాస్

దస్తురాబాద్, మార్చి 1 : వినియోగదారులు విద్యుత్ బకాయిలను చెల్లించాలని ఖానాపూర్ ఏడీఏ కే శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత కరెంట్‌పై సంబంధిత అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అర్హులైన వారు తహసీల్దార్, ఎంపీపీ కార్యాయలంలో గృహజ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత కరెంట్ కోసం నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో 93 శాతం లబ్ధిదారుల వివరాలను నమోదు చేశామన్నారు. బకాయిలు ఉన్నా వారు బిల్లులు చెల్లించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మీటర్ లేని వారు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ అక్రమంగా వాడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, అత్యవసర పరిస్థితులు ఉంటేనే ఎల్‌సీలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సమావేశంలో సబ్ ఇంజినీర్ నాగరాజు పాల్గొన్నారు.

పట్టణ సీఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నిర్మల్ అర్బన్, మార్చి 1 : నిర్మల్ పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన అనిల్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో కలిసి సన్మానించారు. ట్రస్మా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, సోన్ మండల జడ్పీటీసీ జీవన్ రెడ్డి, నిర్మల్ మండల మాజీ ఎంపీపీ పోశెట్టి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి అమర వేణి నర్సాగౌడ్ ఉన్నారు.

నిర్మల్ పట్టణ సీఐ అనిల్‌ను నిర్మల్ మున్సిపల్ కౌన్సిలర్లు పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడారం ప్రదీప్, నల్లూరి పోశెట్టి, అప్ప విజయలక్ష్మిపోశెట్టి, అన్వర్, శ్రీధర్ ఉన్నారు.


సీఐని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కుంటాల: దౌనెల్లిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

కుంటాల, మార్చి, 1: దౌనెల్లిలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ ఆప్క గజ్జారాం శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు గౌస్, మాజీ సర్పంచ్ అహ్మద్, ప్రత్యేకాధికారి ప్రకాశ్, ఎంపీటీసీ సుధాకర్, రమణారావు ఉన్నారు.

లోకేశ్వరం, మార్చి 1 : ధర్మోరాలో ఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులతో శుక్రవారం వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, వీడీసీ శ్రీనివాస్‌రావు, మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు, సాయేందర్, అజోబా పటేల్, ఖైరొద్దీన్, రమేశ్‌గౌడ్, నర్సయ్య, శ్రీనివాస్ గౌడ్, సాయన్న, ఆసిబ్, భూమన్న ఉన్నారు.

దస్తురాబాద్, మార్చి 1 : మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి ఆలయం నుంచి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. నాయకులు నాగన్న, శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

తానూర్, మార్చి 1 : బోల్సాలో రూ. 15 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం వైస్ ఎంపీపీ జిల్లావార్ చంద్రకాంత్, భైంసా మున్సిపల్ కౌన్సిలర్ చందులాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్, పోతన్న, పంచాయతీ కార్యదర్శి గోపీనాథ్ ఉన్నారు.

ధరణి దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్

కుంటాల, మార్చి 1 : పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించడానికి ఈ నెల 5 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధరణి దరఖాస్తులను పరిశీలించారు. పెండింగ్‌లో 111 దరఖాస్తులు ఉన్నాయని, క్షేత్రస్థాయికి వెళ్లి సరిచూసి నివేదికనుపై అధికారులకు పంపిస్తామన్నారు. వారసత్వ పట్టా, మిస్సింగ్ సర్వే నంబరు, ఆధార్ కరెక్షన్స్, పెండింగ్ మ్యుటేషన్, పేరు మార్పు, డిజిటల్ సంతకం లాంటి తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకొని సవరించుకోవాలని సూచించారు. అంబకంటిలో డీటీ నరేశ్‌గౌడ్, దౌనెల్లిలో ఆర్ఐ అడెల్లు మూడు బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సాయన్న, సాగర్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

శెట్‌పల్లిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న తహసీల్దార్

సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

ఖానాపూర్, మార్చి 1: ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేసిందనిహసీల్దార్ శివరాజ్ శుక్రవారం తఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2న ఖానాపూర్, పాత ఎల్లాపూర్, గంగాయిపేట్, దిలావర్‌పూర్, 4న తిమ్మాపూర్, మేడంపెల్లి, కొత్తపేట్, ఎర్వచింతల్, ఇక్బాల్‌పూర్, 5న తర్లపాడ్, సూర్జాపూర్, బాదనకుర్తి, రాజూరా, 6న బావాపూర్(కే), బావాపూర్(ఆర్), సత్తనపెల్లి, మస్కాపూర్, 7న బీర్నంది, సింగాపూర్ గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు

దిలావర్‌పూర్ మార్చి 1: అనుమతిలేకుండా కాల్వ వాగు నుంచి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్వాతి హెచ్చరించారు. శుక్రవారం కాల్వ గ్రామ పంచాయతీలో ధరణిలో పట్టాదారు పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకున్న 32 మంది రైతుల వివరాలను గ్రామస్తుల సమక్షంలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాగులో నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మైనింగ్ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారన్నారు. ధరణిలో సమస్యలు లేని రైతులందరికీ పట్టాదారు పాస్ బుక్కులు అందిస్తామని తెలిపారు. పట్టాదారు పాసుబుక్కులు రాగానే వ్యవసాయ శాఖ అధికారుల వద్ద రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్‌కుమార్, ఏఈవో శ్రీవిద్య, రైతులు ఉన్నారు.

దేవునిగూడెంలో గ్రామసభ

దస్తురాబాద్, మార్చి 1 : దేవునిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి సర్ఫరాజ్ నవాజ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా, గ్రామాలోల అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పెంబి, మార్చి 1: ధరణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తహసీల్దార్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం శెట్‌పల్లి గ్రామంలో ధరణిలో పెండింగ్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో డీటీ లచ్చిరాం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ఇచ్చోడ, మార్చి 1 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముత్యాలిబాయి హమ్మునాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగారాం, సొసైటీ సభ్యులు అర్జున్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ మల్లేశ్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, సీహెచ్ అశ్విని, ఆర్ కవిత, ఎంఆర్‌సీ స్టాఫ్ సురేశ్, సీసీవో సీహెచ్ రవీందర్, సీఆర్పీ శ్యాంసుందర్, సొసైటీ సభ్యులు అర్జున్, భరత్, సునీల్, రాము, అజయ్ ,యువకులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

ఉట్నూర్, మార్చి 1: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఈనెల 12న ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో కుష్భూగుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశం కోసం జిల్లాస్థాయి పోటీలను ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, ప్లెక్సిబిలిటీ టెస్ట్, 6*10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగుపందెం అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉట్నూర్ బాలుర క్రీడాపాఠశాలలో 40, జాతర్లలోని బాలుర క్రీడాపాఠశాలలో 40, ఆసిఫాబాద్‌లోని క్రీడా పాఠశాలలో 40, బోయినపల్లిలో వాటర్ స్పోర్ట్స్ అకాడమిలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతూ 2013-2015 సంవత్సరాల మధ్యలో జన్మించిన గిరిజన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. వీటితో పాటు 4, 5, 6, 7 తరగతులు చదువుతున్న గిరిజన బాల, బాలికలు ఆయా తేదీల్లో ఎలిజిబిలిటీ ఫారం, 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, బొనొఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ సర్టిఫికెట్లతో పాటు సకాలంలో హాజరు కావాలని కోరారు.

హన్మంత్‌రెడ్డికి నివాళి


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అల్లోల, కుటుంబ సభ్యులు

సోన్, మార్చి 1: నిర్మల్ మండలం ఎల్లపెల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మంత్రి అల్లోల సోదరుడు హన్మంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నివాళులర్పించారు. ఇక్కడ కుటుంబసభ్యులు మురళీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్ చైన్‌గేట్, మార్చి,1: జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు ఒప్పంద ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ 1, సైకాలజిస్ట్ 1, స్టాఫ్‌నర్స్ 9, ఏఎన్ఎంలు 6, డాటా ఎంట్రీ ఆపరేటర్ కం అకౌంటెంట్ 1, రిఫ్రిజిరేటర్ మెకానిక్ 1 పోస్టులు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్‌లో డౌన్లోడ్ చేసుకుని సంబంధిత అర్హత పత్రాలు జతచేసి జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఈ నెల 7 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నిర్మల్ అర్బన్, మార్చి 1: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ యోగేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్, దాసరి వేణుగోపాల్, మనోజ్, జిల్లా సహ కార్యదర్శి పోశెట్టి, కార్యవర్గ సభ్యులు రవికుమార్, ప్రసాద్, దినేశ్ తదితరులున్నారు.

యువకుడి బలవన్మరణం